# స్థానిక సంఘము

## పాఠము - 8
## స్థానిక సంఘము

5,6 మరియు 7 పేజీలను మాత్రమే త్రిప్పి పంపుము.

"నేను స్థానిక సంఘములో పాలుపొందుటకు గల ముఖ్య ఉద్దేశ్యమేమిటి ?"

దేవుడు ఈ భూమి మీద మూడు ప్రధానమైన సంస్థలను స్థాపించి యున్నాడు. 1) కుటుంబము, 2) పౌర ప్రభుత్వము, 3) స్థానిక సంఘము. దేవుని యొక్క ఉద్దేశ్యమును సఫల పరచుటకు తప్పిపోయిన వారిని చేరుటకు, రక్షణపొందిన వారిని ఉత్తేజపరచుటకు ఒక విశ్వాసికి తర్ఫీదు నిచ్చుటకు దేవుని యొక్క ముఖ్య ఉద్ధేశ్యమై వున్నది. కాబట్టి క్రైస్తవుని కొరకు దేవుని ప్రణాళిక ఎల్లప్పుడు ఖచ్చితముగా దేవుని సంఘము ద్వారా నెరవేర్చబడుతున్నది.

ఈ పాఠము యొక్క ముఖ్య ఉద్ధేశ్యమేమిటంటే ప్రతి ఒక్కరి దిన దిన జీవితములో ఈ స్థానిక సంఘము ముఖ్య పాత్ర పోషించుట ఎట్లో తెలియజేయ బడుచున్నది.

1. స్థానిక సంఘము అనగా నేమి ?

ఎ) అది ఒక కట్టడము కాదు. అపో. కార్యములు 14 : 27.

1. మనము ఆత్మతోను సత్యముతోను ఆరాధించెదము. యోహాను 4 : 24.
2. మన యొక్క శరీరములు దేవుని యొక్క ఆలయములై యున్నవి. 1కొరింథీ 6 : 19.

బి) అది ఒక శాఖ కాదు లేక సంఘముల సమూహము కాదు.

సి) "స్థానిక" సంఘము అనే పదము ఒక నిర్ధిష్టమైన విశ్వాసుల సమూహము కొరకు పరిచర్య చేయుచూ లేక సేవ చేయుచూ ఉన్నటువంటి ఒక సంఘము. దాని సభ్యులు ఒక భౌగోళక ప్రదేశమునకు చెందినవారై యున్నారు.

1. 1 కొరింథీ. 12 : 27లో బైబిలు గ్రంథము "కొరింథి సంఘము" (మరియు అన్ని సంఘములు) క్రీస్తు యొక్క శరీరముగా బైబిలు తెలియపరుస్తుంది.
2. బైబిలు గ్రంథము సంఘమును మానవ శరీరముతో పోలుస్తుంది. 1కొరింథి 12 : 12-27.
   - ఎ) ప్రతి సంఘము చాలామంది సభ్యులతో కూర్చబడినది. 12వ వచనము.
   - బి) ప్రతి సభ్యునికి వివిధ రకమైన పనులుంటాయి. 14-20 వచనములు.
   - సి) ఏ ఒక్క సభ్యుడు ఒంటరిగా పని చేయలేడు. 21వ వచనము.
   - డి) ప్రతి సభ్యుడు పాలుభాగస్థుడు అగుట చాలా ముఖ్యమైయున్నది (ప్రతి సభ్యుని యొక్క

పాలుపంపులు). 22 - 24 వచనములు.

ఇ) ఒక క్రమముగా పనిచేయు సంస్థ ఒక ఐక్యత కలిగిన యూనిట్‌గా (సమూహముగా) పనిచేయును.

డి) స్థానిక సంఘమునకు ఒక మంచి నిర్వచనము. "బాప్తీస్మము తీసుకున్న విశ్వాసుల యొక్క సమూహము" (అపో. కార్యములు 2 : 41) క్రీస్తు వారిలో నివసించును (ప్రకటన 1 : 13) దేవుని వాక్యపు క్రమ శిక్షణలో వుండును (మత్తయి 28 : 10) ఒక క్రమమైన పరిచర్య (మార్కు 16 : 15) శిష్యరికము (మత్తయి 28 : 19) ఆరాధన (ఫిలిప్పీ 3 : 3) సహవాసము (అపో. కార్యములు 2 : 41,42) చదువుకొనుట (1 కొరింథి 4 : 15) చివరగా దేవుడిచ్చిన రెండు పరిపాలనా పరమైన అధికారములను నెరవేర్చుట (అపో. కార్యములు 2 : 41,42).

2. స్థానిక సంఘము యొక్క ముఖ్య కార్యక్రమము లేక పని ఏమిటి ?

మొట్ట మొదటి సంఘము మన ప్రభువైన యేసుక్రీస్తు ద్వారా స్థాపించబడిన తరువాత, మరియు ఆయన 12 మంది శిష్యులతో ఈ భూలోక సంబంధమైన పరిచర్య ప్రారంభించబడిన తరువాత, ఈ క్రింది కారణములను బట్టి మొట్టమొదటి సంఘము ఏర్పాటు చేయబడినది.

1. దేవుని సువార్త పరిచర్య అపో. కార్యములు 2 : 41.
2. దేవుని వాక్యమును బోధించుట. అపో. కార్యములు 2 : 42.
3. ఇతర విశ్వాసులతో సహవాసముగా నుండుట. అపో. కార్యములు 2 : 42.
4. ప్రార్థన. అపో. కార్యములు 2 : 42.
5. దేవుడిచ్చిన సంఘము చేయు రెండు అధికారములను నెరవేర్చుట (గమనించుట). మొదటిది బాప్తీస్మము అపో. కార్యములు 2 : 42 మరియు రెండవది ప్రభు రాత్రి భోజనము అపో. కార్యములు 2 : 42.
6. దేవుని కృప మరియు శక్తికి ఒక సాక్షిగా నిలువబడటానికి అపో. కార్యములు 2 : 43.
7. దేవుని పరిచర్యలో పరస్పరముగా సహాయపడుట నిమిత్తము. అపో. కార్యములు 2 : 44-47.
8. సమజములో అందరిని చేరుట కొరకు (కలుపుకొనుట). అపో. కార్యములు 2 : 46,47.
9. మన దేవుని స్తుతించటానికి మరియు మహిమ పరచటానికి. అపో. కార్యములు 2 : 47.
10. సత్య సువార్తను ఈ లోక మందంతటను వ్యాపింప చేయుటానికి. మార్కు 16 : 15.
11. స్థానిక సంఘము యొక్క ఒకే ఒక్క ముఖ్యమైన అంశము (సంఘము కట్టుటకు, సంపూర్ణముగా ఇచ్చుటకు, బోధించుటకు, బలపరచుటకు) అపోస్తలులు (సంఘ కాపరులు) చాలా ఫలప్రధముగా లేక అత్యధికంగా దేవుని పరిచర్య చేయుటానికి. ఎఫెసీ 4 : 11-16.

3. దేవుని సంఘ కార్యక్రమాల్లో లేక సంఘ పరిచర్యలో నేను ఎట్లా పాలు పంచుకోవాలి ?

ఎ) మీ యొక్క జీవితములో. ఎఫెసీ 4 : 12లో చెప్పబడిన ప్రకారముగా మీరు మూడు విశాలమైన, సాధారణమైన దశలగుండా ఎదుగుట మంచిది.

1. అపోస్తలుల యొక్క పరిపూర్ణత (లేక) ఆత్మీయ సంబంధమైన ఎదుగుదల గమనించి నేర్చుకొనవలెను.
నీ యొక్క మొట్టమొదటి అంశము లేదా ముందున్న అంశము ఏమిటంటే మీరు దేవుని వాక్యపు బోధనకు సమర్పించుకొని లేక లోబడి దేవుడు మిమ్ములను ఒక మనిషిగా లేక స్త్రీగా ఎట్లు ఉండమని కోరుకుంటాడో ఆ విధముగా ఉండుటకు నేర్చుకొనవలెను.

2. దేవుని యొక్క పరిచర్యలో పాల్గొనవలెను.
తగిన సమయములో నీవు ప్రకృతి సిద్ధముగా దేవుని పరిచర్య ఎక్కడ ప్రారంభించవలెనో లేక ఇప్పటికే ఏర్పాటుచేయబడియున్న పెద్ద సంఘములో ప్రారంభించబడిన దేవుని సువార్త పరిచర్యలో పాలిభాగస్థులగుటకు ఎక్కడ సంఘములో కొన్ని ప్రాథమిక కార్యక్రమాల్లో పాల్గొనాలో అనే అంశములలో దేవుడే నీకు స్పష్టముగా తెలియజేస్తాడు. మత్తయి 4 : 19 యాకోబు 1 : 22–25.

3. క్రీస్తు యొక్క శరీరానికి సాదృశ్యముగా నడిపించబడవలెను.
నీ యొక్క ఎదుగుదల జరుగుచున్న కొలది, సంఘములో ఏవిధముగా ఇప్పటికే పరిచర్య చేశావో అదేవిధముగా ఇతరులను కూడా సంఘములోనికి నడిపించటానికి ఏ విధముగా పరిచర్య చేయాలో, ఎక్కడ నీవు నీ పరిచర్య ప్రారంభించాలో అనే అంశాలకు నీవు చేరుకుంటావు. 2 తిమోతి 2 : 2 1 యోహాను 2 : 14–29 చిన్న బిడ్డలు, యౌవనస్థులు మరియు తల్లిదండ్రులకు.

   బి) ఈ మూడు దశలను సాధారణముగా భౌతిక సంబంధమైన పురుగుదల యొక్క దశలుగా పోల్చవచ్చును. 1. కౌమారదశ, 2. యవ్వన దశ మరియు 3. వృద్ధాప్య దశ.

   సి) చాలా సహనంగా ఉండండి, ఈ పని చేయటానికి కొద్దిగ సమయం తీసుకుంటుంది. దేవునికి విశ్వాసముగా ఉండటానికి ఖచ్చితంగా అవలంబించాలి. అతడు నీ జీవితములో పరిపూర్ణత తీసుకురావటానికి సహనం ఎంతో అవసరం. ఫిలిప్పీ 1 : 5 1 థెస్స. 5 : 24.

4. ప్రాథమక ప్రశ్నలు

ఎ) దేవుడు ఒకవేళ నన్ను మరొక ప్రదేశమునకు మార్చినట్లయితే లేక తీసుకొని పోయినట్లయితే, దేవుడు నన్ను సేవ లేక పరిచర్య చేయమనెడి ఒక ప్రత్యేకమైన స్థానిక సంఘమును నేను ఎట్లు కనుగొందును?

1. దానిని గురించి ప్రార్థన చేయండి. నిన్ను ఏ సంఘములో పాలుపంపులు పొందాలో లేక ఏ సంఘమునకు నీవు హాజరు కావలనో నీకు చూపించమని దేవునిని అడగండి.
2. ఒక ప్రత్యేకమైన సంఘము యొక్క లక్షణములను ఏ విధముగా ఉంటాయో గమనించి మరియు వాటిని ఒక క్రమమైన సంఘము యొక్క బైబిలు సంబంధమైన అవసరతలతో పోల్చవలెను.

   ఎ) ఆత్మల సంబంధమైన రక్షణకు ఏమైనా సాక్ష్యములు ఉన్నవో ఒకసారి తెలుసుకొనవలెను. (ఆ సంఘానికి ఏదైనా ఇతర పరిచర్య ఉందా అనేది కూడా తెలుసుకొనవలెను).
   మత్తయి 7 : 20 అ.కార్య. 2:47.

   బి) వాడు దేవుని బైబిలు గ్రంథాన్ని విశ్వసించి మరియు బోధించుచూ, దేవుని వాక్యము మన జీవితమునకు ఏకైక దర్శిని అని నమ్ముచున్నారో లేదో గమనించండి. తీతు 1 : 9

సి) నాయకులు లేక కాపరులు ఏ విధముగా బైబిలు గ్రంథాన్ని చదివి ధ్యానించు చున్నారో అదే విధముగా సంఘమును దాని సభ్యులను చేయమని ప్రేరేపిస్తున్నారా లేక ఉత్తేజపరుస్తున్నారో గమనించండి. అపో. కార్యములు 17 : 10 – 12.

డి) ప్రజల అవసరతల నిమిత్తము వారు సరియైన పరిచర్య చేస్తున్నారా ?
అపో. కార్య. 2 : 44 రోమా 12 : 13.

ఇ) వారు మిషనరీలను ఇంకొక ప్రదేశానికి పంపించుట మరియు వారికి కావలసిన సహాయమును ఇచ్చి సువార్త వ్యాప్తి కొరకు వారిని పోషించుచున్నారా గమనించండి.
అపో. కార్య. 13 : 1–3.

నోట్సు :

స్థానిక సంఘము
పాఠము – 8

నీ పేరు : ..........................................................................................................

1. దేవుడు భూమి మీద ఏర్పాటు చేసిన మూడు సంస్థలు ఏవి ?

ఎ)
బి)
సి)

2. సంఘము ఎటువంటిది కాదో నీకు తెలిసిన కొన్ని విషయములను వ్రాయండి.
3. స్థానిక సంఘము అనే పదమును నిర్వచించండి.

4. 1 కొరింథీ 12 : 14–27లో చెప్పబడిన రీతిగా సంఘము చాలా విధాలుగా ..............................తో సరిసమానముగా ఉన్నదని బైబిలు గ్రంథము బోధిస్తుంది. లేఖన భాగములలో తెలియజేయబడిన ఐదు భాగాలను వ్రాయండి.

ఎ)

బి)

సి)

డి)

ఇ)

5. సంఘమునకు మరియు మానవ శరీరమునకు నాలుగు ప్రాథమిక పోలికలను వ్రాయండి.

ఎ)

బి)

సి)

డి)

6. యేసు క్రీస్తు యొక్క భూలోక సంబంధమైన సువార్త పరిచర్య, సంఘమును స్థాపించుటలో ముఖ్యమైన కారణములు తెలియజేయండి.

ఎ)

బి)

సి)

డి)

ఇ)

ఎఫ్)

జి)

హెచ్)

7. స్థానిక సంఘము యొక్క అంశాలలో ముందుగా ఉండే ప్రాముఖ్యమైన అంశమేమిటి ?

8. సంఘ కార్యక్రమాలలో పాల్గొనుటకు ఒక క్రమమైన పద్ధతి ఉన్నది.  నీ ఆత్మీయ ఎదుగుదలకు మూడు సాధారణదశలను వివరించండి.

ఎ)

బి)

సి)

9. 1 యోహాను 2 : 14–29లో చెప్పబడిన రీతిగా ఏ విధముగా ఈ మూడు ఆత్మీయ ఎదుగుదల దశలు మానవ భౌతిక సంబంధమైన మూడు దశలతో ఎట్లు జతపరచ వచ్చును.

ఎ)
బి)
సి)

10. ఆత్మీయ ఎదుగుదల అనేది ఎల్లప్పుడు జరిగే ప్రక్రియ. అది క్రమముగా జరగాలంటే ........................లో జరుగుతుంది. కావున క్రైస్తవుడు ............................................... గా వుండాలి.

11. ఒక క్రైస్తవుడు స్థానిక సంఘములో సేవ చేయాలని తలంచితే అతను సరిచూసుకొను కొన్ని లక్షణములను తెలుపండి.

ఎ)
బి)
సి)
డి)
ఇ)

ముఖ్యమైన కంఠత వాక్యములు : ఎఫెసీ 4 : 11–12 1 కొరింథీ 12 : 27 2 తిమోతి 2 : 2. ఈ వచనములను పేజీ వెనుక వైపున వ్రాయండి.

తప్పొప్పులను వ్రాయండి.

1. బైబిలును పూర్తిగా నేర్చుకోవాలంటే నీవు బైబిలు గ్రంథాన్ని మొదటి నుండి చివర వరకు మరల మరల చదువవలెను. ( )
2. సాంఘీక లేదా రాజకీయ సంస్థగా ఉండటమనేదే స్థానిక సంఘము యొక్క ముఖ్యోద్దేశ్యమై వున్నది. ( )
3. స్థానిక సంఘము ముఖ్యముగా పెండ్లిండ్లకు, మరణమునకు మరియు మతపరమైన సెలవులకు మాత్రమే నెలవైయున్నది. ( )
4. ప్రజల యొక్క ఆత్మీయ అవసరతలు తీర్చుటకు సంఘకాపరికి మాత్రమే బాధ్యతైయున్నది. ( )

మీకు ఈ పాఠములోని విషయముల మీద ఏ విధమైన ప్రశ్నలుంటే లేక సందేహాలుంటే మాకు వ్రాయండి.